తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
6 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 309
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## కవితను ప్రశ్నించనున్న సిబిఐ

### -అనుమతించిన ఢిల్లీ కోర్టు



**తరంగాలు-న్యూఢిల్లీ,**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో -మిగతా 2 లో

## ఉప్పల్ మ్యాచ్ వీక్షించిన సిఎం రేవంత్

### -హాజరైన పలువురు సినీ సెలబ్రిటీలు



**తరంగాలు-హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ మైదానంలో సరదాగా ఐపిఎల్ మ్యాచ్ తిలకించారు. పలువురు సెలబ్రిటీలు కూడా మ్యాచ్ వీక్షించేందుకు -మిగతా 2 లో

## హామీల అమలుకు నోట్లు ముద్రిస్తారా

### -కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు



**తరంగాలు-హైదరాబాద్,**

కాంగ్రెస్ ప్రకటించిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో నోట్ల ముద్రణ ఏమైనా చేస్తారేమో... తెలియడం లేదని కేంద్ర -మిగతా 2 లో

## పదేళ్లు చేసింది ట్రయల్ మాత్రమే

- చేయాల్సింది ఇంకా చాలావుంది
- చురు ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**తరంగాలు-జయపుర,**

భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్యకూటమి పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు 'ట్రయిలర్' మాత్రమేనని, చేయాల్సింది మాత్రం చాలానే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్ లోని చురులో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, గత పదేళ్లలో సాధించిన ప్రగతి కంటే చేయాల్సింది చాలా ఉందని, ఎన్నో కలలు ఉన్నాయని, దేశాన్ని తాము ముందుకు తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. ఫిబ్రవరి 26న నేను చురు వచ్చినప్పుడు -మిగతా 2 లో



# సంక్షోభంలో వ్యవసాయరంగం

- పంటలకు నీరందించడంలో కొరవడిన ముందుచూపు
- మేము సస్యశ్యామలం చేసిన రాష్ట్రం ఆగమైంది
- నాలుగు నెలల్లోనే పాలన అస్తవ్యస్థం
- ఇంతకాలం కొతోత ప్రభుత్వం అని ఆగాం
- రైతుబంధు, రుణమాఫీ, దళితబంధు, తులం బంగారం ఏమయ్యాయి
- కరీంనగర్ పర్యటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెసిఆర్ విమర్శలు



**తరంగాలు-రాజన్న సిరిసిల్ల,**

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు. నాలుగైదు నెలల్లోనే కరీంనగర్ ఏడారి అయ్యిందని అన్నారు. దళితబంధు, రైతు రుణమాఫీ, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం వంటి హామీలను నెరవేర్చనందుకు వీరంతా కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయమని -మిగతా 2 లో

# నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ జనజాతర

- పదిలక్షల మందితో భారీ సభకు ఏర్పాట్లు
- మరోమారు ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు
- కాంగ్రెస్ పెద్దల సమక్షంలో భారీగా చేరికల ప్లాన్

**తరంగాలు-హైదరాబాద్,**

తుక్కుగూడ సభకు కాంగ్రెస్ ముమ్మర ఏర్పాట్లు చేసింది. శనివారం జరిగే జనజాతర సభకు 10లక్షల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జనజాతర సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో పాటు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. తుక్కుగూడ సెంటిమెంట్ ను మరోసారి నమ్మింది కాంగ్రెస్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే సభ నుంచి ఆరు గ్యారంటీలు ప్రకటించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అదే సెంటిమెంట్ తో దేశ వ్యాప్తంగా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ క్రమంలో ఏర్పాట్లను మరోమారు మంత్రులు శుక్రవారం పరిశీలించారు. కాంగ్రెస్ పట్ల ఆదరణ -మిగతా 2 లో






## తాగునీటి ట్యాంకులో కోతుల మృత్యువాత

### -విచారణకు ఆదేశించిన కలెక్టర్ హరిచందన
### -బిఆర్ఎస్ రాజకీయంపై మండిపడ్డ ఎమ్మెల్యే

**తరంగాలు నల్లగొండ,**

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆమె షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల -మిగతా 7లో

## కెసిఆర్ అవినీతి సొమ్మును ప్రజలకు పంచుతాం

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరుతాం
- విమర్శలకూ ఓ హద్దుండాలన్న మంత్రులు



**తరంగాలు-హైదరాబాద్**

కూతురు కల్వకుంట్ల కవిత జైలుకు పోయిందని కేసీఆర్ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ మీడియా సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. కేసీఆర్ ఆస్తులపై విచారణ జరపాలని, ఆయన జైలుకు పోవడం ఖాయమని మంత్రి అన్నారు. కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జనాలకు పంచుతామని చెప్పారు. కాళేశ్వరం అవినీతిపై క్యాబినెట్ తీర్మానం చేసి సీబీఐ ఎంక్వైరీ కోరంతామని అవినీతిపై లెక్క తేల్చుతామని ఆరోపించారు. లక్ష అబద్ధాలు ఆడి కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించారని కోమటి రెడ్డి విమర్శించారు. కుక్కలు, నక్కలు అని మాకు తీట్టొచ్చని కౌంటర్ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్‌ల గురించి అడిగితే.. తనను శాసనసభ నుంచి బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తప్పు చేస్తే జైలుకు ఎందుకు పంపలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. తప్పు చేసినట్లు నిరూపిస్తే -మిగతా 2 లో



## కాంగ్రెస్ మోసాలు అనుభవంలోకి వచ్చాయి

### రాముల్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**తరంగాలు-హైదరాబాద్,**

మేనిఫెస్టోల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని, తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అగ్రనేత -మిగతా 2 లో

# సంక్షోభంలో వ్యవసాయరంగం

(మొదటి తరువాయి)

అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం అంటున్న వీరికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'పొలంబాట'లో భాగంగా శుక్రవారం నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. సాగునీరందక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. అన్నదాతలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజ్యంలో ఉన్నది అసమర్థులు, చవట దద్దమ్మలని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులను అగమాగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి లేదు.. మన్ను లక్ష్మి లేదు అంతా మోసమని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం తప్పిదాల వల్ల 209 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన రైతులకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పండిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇక నీ డ్రామాలు నడవవని హెచ్చరించారు. కేఆర్ఎంబీ అధికారులు ఏమైనా తమకు బాసులా అని ప్రశ్నించారు. 'ముఖ్యమంత్రి నేనా.. నువ్వా.. నేను వెళ్లగానే..మోటార్లు ఆన్ చేశారు' అని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. డిసెంబర్ 9వ తేదీన మాఫీపై చేసిన సంతకం ఏమైందని నిలదీశారు. కరీంనగర్‌లో మేం జలధారలు సృష్టించి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించామని.. ఇప్పుడు కేవలం నాలుగైదు నెలల్లోనే ఆ జలధారలు ఎందుకు ఎడారులుగా మారినయని కేసీఆర్ ప్రశ్నించారు.అంతకు ముందు ఆయన బాబూజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. కాళేశ్వరం పూర్తయినందున ఈ జిల్లాలో ఇక నీళ్లకు డోకా ఉండదు, జిల్లాలో నాలుగు సజీవ జలధారలు అమృత ధారలుగా ఉంటయి, నిరంతరం ఈ జిల్లాను కాపాడుతయని చెప్పిన. ఆ సజీవ జలధారలను మేం సృష్టించినం. జిల్లా ప్రజలు వాటి ఫలితాలను అనుభవించిండ్రు' అని కేసీఆర్ తెలిపారు. గోదావరి మీద నర్మించిన బ్యారేజీలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తికావడం, ఎస్సారెస్పీకి నీళ్లు తక్కువైతే కాళేశ్వరం నుంచి నింపుకునే విధంగా పునరుజ్జీవం రావడంతో గోదావరి నది 200 కిలోమీటర్లపాటు నిండు జలాలతో ఉండేది. గత ఐదారేళు ప్రజలు వాటిని ఎలా అనుభవించిండ్రో యావత్ ప్రజానీకానికి తెలుసు' అని కేసీఆర్ అన్నారు. 'ఇన్ని జలధారలు సృష్టించి, నాలుగైదేండ్లు చక్కటి ఫలితాలు లభించి, లక్షల టన్నుల ధాన్యం పండించి, ఎంత కావాలంటే అంత తాగునీరు అనుభవించిన కరీంనగర్ ప్రజలు నాలుగైదు నెలల్లోనే ఏం జరుగుతున్నదో చూస్తున్నరు. ఈ జలధారలు ఎడారులుగా మారిపోయినయ్. నిండు జలాలతో కళకళలాడిన రాష్ట్రంలో ఎందుకు ఈ పరిస్థితులు వచ్చినయ్..? ప్రస్తుతం ప్రభుత్వం తెలివి తక్కువ, అసమర్థ, అవివేక, చవట విధానాలవల్ల, అర్భకత్వం వల్ల ఈ దరిద్రం వచ్చింది. 2014కు ముందు తెలంగాణలో ఏ గోస ఏ ఏడుపు ఏ బాధ, ఏ మంచి నీళ్ల ట్యాంకర్‌లు, ఏ బిందల కొట్లాటలు, ఏ కాలిపోయిన మోటర్లు కనబడుతుండెనో ఇప్పుడు అదే పరిస్థితి కనబడుతున్నది' అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో లత్కోర్‌లు రాజ్యం ఏలుతున్నారని ధ్వజమెత్తారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువేనని అన్నారు.



15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కేసీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను తన ప్రభుత్వంలో జైల్లో పెట్టాలనుకుంటే పెట్టేవాళ్లమని హెచ్చరించారు. మిడ్ మానేరు కట్ట కొట్టుకుపోవడానికి కోమటిరెడ్డి కంపెనీయే కారణం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ ఆ మంత్రి అడ్డం పొడవు మాట్లాడుతున్నారని కేసీఆర్ విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేసీఆర్ మండిపడ్డారు. రైతులు బ్యాంకులకు ఉరుకుండ్రి.. డిసెంబర్ 9 నాడు సంతకం చేస్తా.. 2 లక్షల రుణమాఫీ చేస్తా.. అని రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేసీఆర్ గుర్తు చేశారు. ఆ హామీ ఎక్కడికిపోయిందని.. డిసెంబర్ 9న వెళ్లి ఎన్ని రోజులు అయ్యిందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుందని.. ఇంకా దాని మీద ఊసే లేనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.మీ పాగల్ పని వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయమే సంక్షోభానికి గురయ్యే పరిస్థితి వచ్చిందని.. అయినా కూడా రైతు రుణమాఫీ మీద ఉలుకు పలుకు లేదని మండిపడ్డారు. వర్షాకాలం వడ్లు వస్తే దానికి బోనస్ ఇవ్వలేదు. క్వింటాల్‌కు 500 ఇస్తామని చెప్పి ఇయ్యలే. ఇవాళ కొనుగోలు కేంద్రాలు పెట్టినమని చెప్పిండ్రు.. కానీ బోనస్ ఇస్తారా? లేదా? అనేదాని మీద ఉలుకులేదు.. పలుకు లేదు. ఇవ్వకపోతే మిమ్మల్ని వెంటాడుతాం అని హెచ్చరించారు. ఇదే రిఫరెండం అనుకుని ఓటేయమని మీరే చెప్పిండ్రు కదా.. మీ సంగతేంటో ప్రజలు చూపిస్తారు. బోనస్ ఇవ్వకపోతే.. బోగస్ అని మీకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతారు. కర్రు కాల్చి వాత పెడతరు.' అని కేసీఆర్ హెచ్చరించారు. బోనస్‌కు ఎలక్షన్ కోడ్ అడ్డురాదని చెప్పారు. రైతులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మీకి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పిండ్రు.. మార్కెట్‌లో ముఖ్యమంత్రికి, మంత్రులకు తులం బంగారం కొందామంటే దొరకట్లేదా? అని ప్రశ్నించారు. గొర్రెల యూనిట్లు ఇస్తారనే ఆశతో యాదవ సోదరులు వందల కోట్లు కట్టి ఉన్నారు.. కానీ గొర్రెల యూనిట్లు బంద్ చేసిండ్రు. దానిపై మిమ్మల్ని శిక్షించేందుకు యాదవ సోదరులు రెడీగా ఉన్నారని కేసీఆర్ అన్నారు. ' మేం 1.30 లక్షల మందికి దళితబంధు



మంజూరు చేశాం. మేం 10 లక్షలు ఇచ్చేవాళ్లం.. మీరు 12 లక్షలు ఇస్తామని అన్నారు. దాని మీద కూడా ఉలుకులేదు పలుకు లేదు. మేం రిలీజ్ చేసిన డబ్బు కూడా ఫ్రీజ్ చేశారు. అని పేర్కొన్నారు. ఇటువంటి మొద్దు నిద్రపోయే సర్కార్‌కు బరతలు పెట్టుకుని వాయించుడే కరెక్ట్ అని దళిత సోదరులకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలకు వచ్చే వీళ్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. అన్న వస్త్రాం ఇస్తారని వెళ్తే.. ఉన్న వస్త్రం ఉడుచుకుపోయిందన్నట్టుగా రాష్ట్రంలో పరిస్థితి మారిందన్నారు. 12 లక్షలు ఇస్తారని మీకు ఓటేస్తే.. పాత 10 లక్షలు మంజూరు చేసుడు లేదు.. కొత్త దానిపై ఊసే లేదని మండిపడ్డారు. దళిత పులులు ఎక్కడికక్కడ గర్జించాలి.. కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పింఛన్లు ఉన్నాయి. మేం 2 వేలు ఇస్తే.. మీరు నాలుగు వేలు ఇస్తామని మాట ఇచ్చిండ్రు. అంటే ఇంట్లో ముసలమ్మ ముసలయ్య ఉంటే ఇద్దరికీ ఇస్తామని చెప్పిండ్రు. వాళ్లు ఇంకో 30 లక్షల మంది ఉన్నారు. అంటే మీరు ఎంతమందికి ఎగనామం పెట్టిండ్రు. ఒక నెల అయితే 2వేల పింఛన్లు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు వేలు లేవు.. మన్ను లేవు.. ఇంకా సిగ్గులేకుండా మీ పాలనను రిఫరెండం అని చెబుతారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గలీజ్‌గా మాట్లాడుతున్నాడరని కేసీఆర్ మండి పడ్డారు. ఓ ముఖ్యమంత్రి స్థాయిలో వంద రోజుల్లో 200 మంది రైతులు చనిపోయారని నేను చెబితే.. 48గంటల్లో వివరాలు ఇవ్వండి.. నష్టపరిహారం ఇస్తామన్నారు. కానీ, మేం నాలుగు గంటల్లోనే లిస్టును సీఎస్‌కు పంపినం. 209 మంది జాబితా పంపినం.

# నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ జనజాతర

(మొదటి తరువాయి)

పెరిగిందని, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రులు సీతక్క, శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. సమయానికి సభకు చేరుకోవాలని వారు ప్రజలను కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమరం కోసం పూరించిన శంఖారావం.. పోటెత్తిన జనం.. చెప్పిమరీ అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ. అందుకే.. తమకు కలిసొచ్చిన తుక్కుగూడ సెంటిమెంట్‌ను లోక్‌సభ ఎన్నికల్లో కూడా రిపీట్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈనెల ఆరున శనివారం సాయంత్రం జరిగే తుక్కుగూడ జనజాతర సభతో హిస్టరీ రిపీట్ చేయాలన్నది రేవంత్ టీమ్ లక్ష్యం. పదిలక్షలమంది జనాన్ని సమీకరించాలన్నది టా÷-గ్గ÷ట్. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి జాతీయ నేతలు హాజరయ్యే సభ కనుక దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. 70 ఎకరాల్లో సభ, 550 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు? వారం రోజులుగా రూపుదిద్దుకుంటున్న సభా వేదిక.. ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు జరుగుతున్న జన సమీకరణ? ఇవన్నీ కలిసి తుక్కుగూడ సభ తెలంగాణ రాజకీయాల్లో మోస్ట్‌వాంటెడ్‌గా మార్చేశాయ్. వీటన్నికంటే ముఖ్యంగా పాంచ్‌న్యాయ్-పచీస్ గ్యారంటీస్ పేరుతో లాంచనంగా విడుదలైన కాంగ్రెస్ మేనిఫెస్టో తుక్కుగూడ సభావేదిక మీదే జనానికి పరిచయం కాబోతోంది. అందుకే దేశం చూపు తుక్కుగూడ వైపు అంటూ ప్రచారం చేసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. కనీసం 13 ఎంపీ స్థానాలు గెలవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ.. ఆ మేరకు పార్టీ లీడర్‌షిప్‌ను బలోపేతం చేసుకుంటోంది. గేట్లెత్తేశామని ఓపెన్‌గా చెప్పిమరీ ఆపరేషన్ ఆకర్ష్ షురూ చేస్తోంది. అందుకే తుక్కుగూడ సభను చేరికల సభగా కూడా అంతర్గతంగా ప్రకటించుకుంటోంది. కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలుంటాయని ఇప్పటికే సంకేతాలు కూడా వచ్చేశాయ్. హైకమాండ్ సమక్షంలో పార్టీలో చేర్చుకునేందుకు కొన్నాళ్లుగా ప్రతిపక్ష నేతలకు గాలం వేస్తోంది కాంగ్రెస్ పార్టీ. టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరుపుతూ వస్తోంది టీమ్ ఆఫ్ రేవంత్ రెడ్డి. ఏ పార్టీ నుంచి ఎవరెవరు ఎంతెంతమంది కాంగ్రెస్‌లో చేరతారనే చర్చ కూడా జోరుగా జరుగుతోంది. ఒక్క గులాబీ పార్టీ నుంచే ఏకంగా 12 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ మోసాలు అనుభవంలోకి వచ్చాయి

(మొదటి తరువాయి)

రాహుల్‌గాంధీకి శుక్రవారం ఒక బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ మోసాలు ఇప్పటికే అనేకసార్లు అనుభవపూర్వకంగా రుజువైనందున, మళ్లీ మేనిఫెస్టోల పేరుతో ప్రజలను మోసం చేయవద్దని సూచిస్తున్నామని లేఖలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, వారికే ఎంపీ టికెట్ కూడా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకొస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం హాస్యాస్పదమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి అరచేతిలో స్వర్గం చూపిస్తూ హామీలివ్వడం తర్వాత చేతులు ఎత్తేయడం మీకు అలవాటేనని లేఖలో హరీశ్‌రావు చురకంటించారు. 'కాంగ్రెస్ మోసం చరిత్రలో ఎన్నోసార్లు రుజువయింది. మీ నాయకత్వంలోనే 2004, 2009 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. రెండు సందర్భాల్లోనూ అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో మీరే అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన అన్ని హామీలన్నింటిని విస్మరించారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అసలు మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉన్నదా ? ఒక్కదానినైనా అమలు చేశారా ? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? ఈసారి మీ మేనిఫెస్టోలో చెప్పిన మాటలకు చేతలకు ఏమాత్రం పొంతనలేదని విషయం ఇప్పటికే రుజువైంది. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీరు చెప్పలేదు.

# కవితను ప్రశ్నించనున్న సిబిఐ

(మొదటి తరువాయి)

ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు.

# ఉప్పల్ మ్యాచ్ వీక్షించిన సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

వచ్చారు. ఐపిఎల్ మ్యాచ్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను ఆయన వీక్షించారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ మ్యాచ్ చూసేందుకు శుక్రవారం ఉప్పల్ మైదానానికి వచ్చారు. ఈ క్రమంలో వీరిద్దరు కలిసి మ్యాచ్‌ను వీక్షిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఉప్పల్ క్రీడా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. హైదరాబాద్- చెన్నై మధ్య జరుగుతోన్న ఐపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. కుటుంబంతో కలిసి ఆయన మ్యాచ్‌ను తిలకిస్తున్నారు. రేవంత్ రెడ్డిని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం.. సీఎం.. అంటూ కేరింతలు కొట్టారు. అలాగే, ప్రముఖ సినీ నటులు చిరంజీవి, వెంకటేశ్, బ్రహ్మానందం, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, పట్నం సునీతా రెడ్డి పాటు పలువురు ప్రముఖులు మ్యాచ్ తిలకిస్తూ కనిపించారు. మ్యాచ్‌కు అభిమానులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఇరు జట్ల ఫ్యాన్స్ పోటాపోటీగా తరలి రావడంతో స్టేడియం అంతా ఆరెంజ్, పసుపు రంగులమయమైంది. కాగా సీఎం రేవంత్ రెడ్డి రోజువారీ కార్యక్రమాల్లో చాలా చాలా బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. క్షణం తీరికలేని షెడ్యూల్ ఉంటుంది. అయితే ఐపీఎల్‌లో కీలక జట్టు అయిన చెన్నై సూపర్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ తలపడుతున్న నేపథ్యంలో కాస్త ఆట విడుపుగా రేవంత్ రెడ్డి క్రికెట్ మ్యాచ్‌ను చూస్తున్నారు. కాగా సీఎంలు ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించడం ఇదే తొలిసారి కాదు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించిన విషయం తెలిసిందే. గతేడాది తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అయితే చెన్నై ఆటగాళ్లను ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు కూడా. ఎంఎస్ ధోనీతో అయితే కుటుంబ సభ్యులంతా కలిసి ఫొటోలు కూడా దిగిన విషయం తెలిసిందే.

# హామీల అమలుకు నోట్లు ముద్రిస్తారా

(మొదటి తరువాయి)

మంత్రి కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతులు, మహిళలు, యూత్ టార్గెట్‌గా ఈ మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసింది. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శాసనసభ ఎన్నికల్లో డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన అనేక హామీలను ముందుగా కాంగ్రెస్ అమలు చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్, మహిళ డిక్లరేషన్, ఎస్సీ.. ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయాలన్నారు. దళితుడని బాబూ జగ్జీవన్ రామ్‌ను ప్రధాని కాకుండా కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలను జగ్జీవన్ రామ్ వ్యతిరేకించారన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించటానికి జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# పదేళ్లు చేసింది ట్రయల్ మాత్రమే

(మొదటి తరువాయి)

బాలాకోట్‌లో 'ఎయిర్ స్ట్రైక్' జరిగింది. టెర్రరిస్టులకు మనం గుణపాఠం చెప్పాం. భరతమాతను ఎట్టి పరిస్థితుల్లోనూ తలదించుకోనీయమని ఆ సమయంలో నేను చెప్పడం జరిగింది. భారత్ సర్జికల్ దాడులు, వాయుదాడులు జరిపినప్పుడు కాంగ్రెస్, విపక్ష కూటమి నేతలు ఆధారాలు చూపించమని ప్రశ్నించారు. దేశాన్ని విభజించడం, సైన్యాన్ని అవమానించడమే కాంగ్రెస్ పార్టీ ఐడెంటిటీ అని మోదీ ఎద్దేవా చేశారు. అయోధ్యలో రామమందిరం అంశం విషయంలోనూ మౌనంగా ఉండాలని తమ పార్టీ యూనిట్లకు కాంగ్రెస్ అడ్వయిజరీ జారీ చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ట్రిపుల్ తలాక్ అంశాన్ని మోదీ ప్రస్తావిస్తూ, ట్రిపుల్ తలాక్ చట్టం రద్దు ముస్లిం సోదరీమణులకు ఎంతో సహాయ పడిందని చెప్పారు. ఎందరో ముస్లిం తల్లులు, సోదరీమణులను ప్రాణాలను కాపడమే కాకుండా ప్రతి ముస్లిం కుటుంబానికి మోదీ రక్షణగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడాన్ని పరోక్షంగా మోదీ ప్రస్తావిస్తూ, బీజేపీ ఏదైతే చెప్పిందో అది చేసి చూపిస్తుందని అన్నారు. ఇతర పార్టీల్లా కాకుండా బీజేపీ కేవలం మేనిఫెస్టో విడుదల చేయడం కాకుండా 'సంకల్ప్ పాత్ర'తో ముందుకు వస్తుందన్నారు. 2019 'సంకల్ప్ పాత్ర'లో ఏవైతే చెప్పామో వాటిలో దాదాపు అన్నింటినీ నెరవేర్చామని మోదీ చెప్పారు. చురు లోక్‌సభ నియోజకవర్గంలో ఈసారి ఆసక్తికరమైన పోటీ నడుస్తోంది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఫీఖ్ మండేలియాపై గెలిచిన బీజేపీ నేత రకుల్ కాశ్వాన్ ఈసారి పార్టీ మారారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఈసారి ఆయన చురు నుంచి పోటీ చేస్తు?న్నారు. బీజేపీ తమ అభ్యర్థిగా దేవేంద్ర ఝఝూరియాను పోటీలోకి దింపిది. ఏప్రిల్ 19న తొలి విడతలో భాగంగా చురులో పోలింగ్ జరుగనుంది.

# కెసిఆర్ అవినీతి సొమ్మును ప్రజలకు పంచుతాం

(మొదటి తరువాయి)

తానే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని ఆయన తేల్చి చెప్పారు. కేసీఆర్ అవినీతి అక్రమాలకు కాళేశ్వరం పరాకాష్టగా మారిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అధికారం పోయిందనే ఆవేదనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్‌ని కొరికిసంపుతా అంటే ఏంటో కేసీఆర్ చెప్పాలని నిలదీశారు.ఆయన ఇష్టమున్నట్లు మాట్లాడితే తమ క్యాడర్ చూసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేశామని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తుక్కుగూడ సభతో సత్తా చాటుతామని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలో రామచంద్ర గూడెం వై జంక్షన్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో దళితుల ముద్దుబిడ్డ మహానేత దేశ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా జయంతి సభ చేయడం జరిగింది ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర ఉద్యమం తో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడినదని జగ్జీవన్ జీవితం 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలో చంద్వా అనే గ్రామంలో జన్మించారని దళిత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా మేధావిగా రాణించాలన్నారు జగ్జీవన్ రామ్ పాఠశాలలో చదువుతున్నప్పుడు కుండలో నీటిని తాగడానికి ఆధిపత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో దీనిని సహించలేక ప్రతి కుండను పగలగొట్టి నిరసన వ్యక్తం చేసిన మహా నాయకుడు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు జె.రాజు టి.అశోక్ వి.మట్టయ్య యం.కొండల్ యం.కాంతయ్య టి.సైదులు ఎన్.నాగభూషణం టి. అంజి యం.శ్రీను డి.నాగేష్ కే.హరీష్ జి.రాజు మురళి వి. సైదమ్మ ఎస్.నాగరాజు వెంకటేశ్వర్లు జయరాజు కొండల్ పాల్గొన్నారు

## బాబూ జగ్జీవన్ రామ్ కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఘన నివాళి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో కూసుమంచి**
భారత తొలి ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని పాలేరు లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమావేశమై ముచ్చటించారు. అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు.జీళ్ళ చెరువులో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈ నెల 14, 15, 16 వ తేదీలలో నిర్వహించనున్న పొంగులేటి యువసేన కమిటీ కబడ్డీ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పాలేరులోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నిర్వాహకులతో మాట్లాడారు. విజయవంతంగా పోటీలు నిర్వహించాలని సూచించారు.

## బాబూజీగా ప్రసిద్ధి చెందిన జాతీయ నాయకుడు బాబు జగజీవన్ రావు

### -ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన బాబూజీ నడిచిన బాట.. ఆయన అనుసరించిన




ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ వారి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,రాష్ట్ర నాయకులు గంటెల విద్య సాగర్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్న రవి కుమార్ అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు,చావ కిరణ్, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అర్బన్ టౌన్ అధ్యక్షులు కొమిలి శ్రీనివాస్ 1 టౌన్ అధ్యక్షులు పిల్లల మర్రి వెంకట్ మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బాబు జగ్జీవన్ రావ్ జయంతి

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం బట్టి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి డి ఆర్. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశం రకరకాల అసమానతలు వ్యత్యాసాలతో విచ్ఛిన్నమైపోతుంది. ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా ఈ దేశాన్ని అద్భుత జాతిగా నిర్మించిన బాబు జగ్జీవన్ రామ్ బాటలో ఈ దేశ ప్రజానీకం నడవాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో పుట్టడం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను.జగ్జీవన్ రామ్ రక్షణ మంత్రి గానే కాకుండా అనేక రకాల శాఖల మంత్రిగా దక్షతతో వ్యవహరించారు. జగ్ జీవన్ రామ్ పాలన అనుభవం భారతదేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి ఉపయోగపడింది.చట్టసభల్లో మాట్లాడిన తీరు ప్రజా జీవితంలో వారు గడిపిన తీరు. దేశంలోని బడుగు బలహీన వర్గాల గురించి కాకుండా దేశ సంక్షేమం కోసం వారు అనేక ప్రణాళికలు రచించారు. దేశ ఔన్నత్యానికి పునాదులు వేశారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా రూపొందించడంలో ఆయన పాత్ర కీలకం.ఈ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలన్న రాజ్యాంగబద్ధ పాలన జరగాలన్న బాబు జగ్జీవన్ రామ్ బాటలో దేశ ప్రజలు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, రరాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం నియోజక పార్లమెంటరీ ఎన్నికల ఇంఛార్జి శివ కుమార్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాసరి దానియల్,జిల్లా ఐ ఎన్ టి యు సి,మహిళా, యువజన, మైనారిటీ, కిసాన్ కాంగ్రెస్, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య,యాడ్లపల్లి సంతోష్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ ,మిక్కిలినేని మంజులనరేందర్, పల్లెబోయిన భారతి చంద్రం, గజ్జెల లక్ష్మీవెంకన్న, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, మోతుకూరి ధర్మారావు, వనం ప్రదీప్తచక్రవర్తి (బాబు), నగర ఓబీసీ సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, బండి నాగేశ్వరరావు, అంజని కుమార్, రజి, తవిడబోయిన రవి, బండి రమేశ్, శ్రీను, అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, కొట్టేముక్కల నాగేశ్వరరావు, కమతం రామక్రిష్ణ, అక్కినేని పూర్ణ చందర్ రావు, గడ్డం వెంకటయ్య,విప్లవ కుమార్,ఎం డి పాషా, వేణు, షేక్ అబ్దుల్ రెహమాన్, ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, రెంటాల ప్రసాద్, తలారి నాగభూషనం, సుదర్శన్, జాని, అవేజ్, రాకేశ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి గుండెకాయ

### -కలిసి మెలిసి పని చేసి విజయం సాధిద్దాం: ఎంపీ నామ




**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
పార్టీకి కార్యకర్తలే గుండెకాయ అని, పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మెలిసి పని చేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.శుక్రవారం వైరాలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మదన్ లాల్ , రాములు నాయక్ తో కలిసి మాట్లాడారు. కార్యకర్తలు కష్ట పడి పని చేయబట్టే నాయకులుగా తాము ఎన్నో పదవులు అనుభవించామని అన్నారు.కాంగ్రెస్ మాయ మోసపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజల్లో ఇప్పుడు మార్పు వచ్చిందని, అవకాశం కోసం ఎదురు చూస్తూ కసితో ఉన్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఏకీభవించి , కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ విజయం నాంది కావాలన్నారు. గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేసి మోసపోయినామని గ్రహించిన ప్రజలు ఈసారి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కసిగా, సైలెంట్ గా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ, జిల్లా ప్రజల వాణిని పార్లమెంట్ లో వినిపించాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు .బీజేపీ, కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఏనాడు పార్లమెంట్ లో ప్రజల పక్షాన నోరు విప్పలేదన్నారు. తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు మొదటి ఓటు తానే వేశానని గుర్తు చేశారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు కళ్లారా చూశానని, 10 ఏళ్ల అభివృద్ధి ఎలా ఉంది ? ఇప్పుడెలా ఉందో చూస్తున్నామని అన్నారు. తాగు, సాగు నీరు లేక ఎండిన పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయి ,ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. ఎల్లవేళలా కార్యకర్తలకు వెన్నుదన్నుగా అండగా నిలుస్తానని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామను గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు. నామ గెలువునకు ప్రతి ఒక్కరం కంకనబద్ధులము కావలన్నారు. కాంగ్రెస్ మాయ, మోసపు మాటలను నమ్మి మోసపోయిన ప్రజలు ఎన్నికల కోసం నిశ్శబ్దంగా కసితో ఎదురు చూస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే లు మదన్ లాల్, రాములు నాయక్ మాట్లాడుతూ అబద్దాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో మట్టి కరిపించాలని అన్నారు. బీఆర్ ఎస్ కు క్షేత్ర స్థాయిలో బలమైన క్యాడర్, కార్యకర్తలు ఉన్నారని, నామను అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు గిఫ్టుగా ఇద్దామన్నారు. నామ అజాత శత్రువని, అందరికీ కావాల్సిన నాయకుడు నామను అందరం కలిసి కట్టుగా ముందుకు సాగి, గెలిపించుకోవాలని రాములు నాయక్ అన్నారు. కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల్లో మార్పు వచ్చిందని, ఉత్తమ పార్లమెంటేరియన్ నామను మళ్లీ పార్లమెంట్ కు పంపేందుకు శక్తియుక్తులను ప్రదర్శించాలన్నారు.బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మదన్ లాల్, రాములు నాయక్, కొండబాల కోటేశ్వరరావు, సీతారాములు,లాల్ అహ్మద్, రవి, విశేశ్వరరావు, జీవన్,మాదినేని సునీత,కాపా మురళీ కృష్ణ, నంబూరి కనకదుర్గ,తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి రాజ్యసభకు పంపిన కేసీఆర్ కి కృతజ్ఞతలు

### -బీఆర్ఎస్ అభ్యర్థి నామకు ఘన విజయం చేకూర్చుదాం
### -ఎంపీ వద్దు రవిచంద్ర

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా**
ఎంపీ రవిచంద్ర వైరా బిఆర్ఎస్ సభలో పాల్గొన్నారు. లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు మదన్ లాల్, రాములు నాయక్, కోటేశ్వరరావులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తనను రాజ్యసభకు తిరిగి పంపిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాజ్యసభకు ఇటీవల జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ పక్షాన రవిచంద్రను పార్టీ అధినేత నిలపడం,ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం తెలిసిందే.రవిచంద్ర చేత గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం స్వీకారం చేయించారు.ఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి శుక్రవారం ఉదయం నేరుగా ఖమ్మం జిల్లాకు చేరుకుని పలు




కార్యక్రమాలలో పాల్గొన్నారు.అలాగే ఎంపీ వద్దిరాజు వైరాలో ఏర్పాటు చేసిన పార్టీ మండల,పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్, రాములు నాయక్,కొండబాల కోటేశ్వరరావులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, పార్టీ ఓకే ఒక సీటు గెలుచుకునే అవకాశం,రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం ఎంతోమంది ఆశావహులు ఉన్నా కూడా మహానేత కేసీఆర్ తన పేరునే ఖరారు చేయడం గొప్ప విషయమన్నారు.పార్టీ ఉన్నతి కోసం తాను చేస్తున్న కృషి, బీసీ బిడ్డను కావడం,బహుజనులకు అవకాశాలు పెంపొందించాలనే సదాశయంతో కేసీఆర్ తనను తిరిగి రాజ్యసభకు పంపడం జరిగిందని వివరించారు.తాను కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా, ఆదేశానుసారం పార్టీ కోసం అహర్నిశలు కృషి సల్పుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కేసీఆర్ తన పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి దేశం మొత్తం మీద ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు.కరెంట్,సాగుతాగునీళ్లు పుష్కలంగా అందుబాటులోకి తెచ్చారని, దేశంలోని రైతు సంఘాల నాయకులంతా తెలంగాణకు విచ్చేసి అధ్యయనం చేసిన సందర్భాలను ఎంపీ రవిచంద్ర గుర్తుచేశారు.ఈ లోకసభ ఎన్నికలలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలందరం కూడా మరింత సంఘటితమై బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు ఘన విజయం చేకూర్చుదామని ఎంపీ రవిచంద్ర అన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ ప్రముఖులు వెంకటేశ్వర్లు,కనకదుర్గ,పనమ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.సమావేశం ప్రారంభానికి ముందు నాయకులందరు మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 115వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# మహిళల భద్రత కు ప్రాధాన్యం ఇవ్వాలి

**-వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు**
**-ఆపదలో తోడుగ, మహిళలకు అండగా పూర్తి భద్రతనిస్తున్న ఖమ్మం కమీషనరేట్ షీ టీమ్స్**
**-సిపి సునీల్ దత్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం పోలీస్ కమీషనర్ శ్రీ సునీల్ దత్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లలో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో ఎస్ హెచ్ ఈ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఖమ్మం కమీషనరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (06 ఏప్రిల్ 2024 ) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 96 నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 26 మంది అమ్మాయిలు మరియు మహిళలు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది. మార్చ్ నెలలో 09 ఫిర్యాదులు రాగ 4 పెట్టీ కేసులు, 3 గురికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. అవగాహన కార్యక్రమాలు 35 నిర్వహించడం జరిగినది. గత కొన్ని రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మరియు పార్క్స్ వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 06 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100,షీ టీం నెంబర్ 8712659222 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు

**-త్రాగునీటి సరఫరా అధికారి కే. సురేంద్ర మోహన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం పాలేరు జలాశయంలో నీటి నిల్వను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగర్ జలాలతో నేటి మధ్యాహ్నం వరకు పాలేరు జలాశయం నీటి స్థాయి 11 అడుగులకు చేరిందని, ఇప్పటి వరకు పాయింట్ 5 టి.ఎం.సీ నిరు విడుదల చేయడం జరిగిందన్నారు. మరో పాయింట్ 5 టి.ఎం.సి నీటి విడుదలకు సంప్రదింపులు జరిపి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. త్రాగునీటి అవసరాల మేరకు కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, మిషన్ భగీరథ సి.ఇ.శ్రీనివాస్, ఆర్డిఓ జి.గణేష్, ఇరిగేషన్, మిషన్ భగీరథ ఇ.ఇ.లు మంగళంపూడి వెంకటేశ్వర్లు, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి

**-పోలీసులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి**
**-గిరిజనులు, పోలీసులు మధ్య పోడు భూముల ఘర్షణపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**
**-మద్దిశెట్టి సామేలుపై అక్రమ కేసిన ఎత్తివేయాలి**
**-పిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సత్తుపల్లి పోడు భూముల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనులు, గిరిజన మహిళలపై దుర్భాసలాడుతూ, విచక్షణారహితంగా దాడిచేసిన విషయంలో సదరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, పోడు భూమి సాగు విషయంలో జరిగిన గొడవలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటికి తెలియజేయాలని టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, చంద్రాయపాలెం గిరిజనులు పోడు సాగు విషయంలో జరిగిన గొడవలో సీఐ తో పాటు వచ్చిన పోలీసులు సహనం కోల్పోయి గిరిజనుల పట్ల అసభ్య పదజాలంతో దుర్భసలాడుతూ విచక్షణ రహితంగా తలలు పగలకొట్టారని ఆరోపించారు. అదనపు పోలీసు బలగాలతో గిరిజనులు, గిరిజనుల మహిళలను పోలీస్ స్టేషన్లోకి తీసుకువెళ్లి విపరీతంగా కొట్టి దాడిచేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయడంతో పాటు సస్పెండ్ చేయాలని, నిజ నిర్ధారణకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామ్యూల్ జిల్లాలో జన బలగం కలిగి మల్లు నందినికి ఎంపీగా అవకాశం ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేయడం, పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని ప్రజల మధ్య బలంగా మాట్లాడుతున్న మద్దిశెట్టి సామేలుపై రాజకీయ కక్షతో అణచివేసే కుట్ర కొనసాగుతోందని, అందులో భాగంగానే శామ్యూల్ ను అక్రమకేసులో అరెస్టుచేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయాధికారం ఎవరికీ ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**- మహనీయుని ఆశయాలను సాధించాలి... మెరుగు జానిలి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ యువకులందరూ కలిసి స్వతంత్ర సమరయోధుడు మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెరుగు జాని మాజీ వార్డ్ నెంబర్ మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే,మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ వారి చేసిన సేవలను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. కుల వివక్ష నిషేధం,దళితులకు రాజకీయ ప్రాతినిధ్యం విశేష కృషి, దళితుల సామాజిక, రాజకీయ హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వ్యక్తి. జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షత రూపుమాపేందుకు కృషి చేశారు. భారత వ్యవసాయ మంత్రిగా పనిచేసినప్పుడు హరిత మండలాలు ఏర్పాటు చేయడం భారతావనిని తీవ్రమైన కరువు బారిన పడకుండా స్వయంప్రతిపత్తి సాధించేలా చర్యలు తీసుకున్నాడు,దళితుల అభ్యున్నతి దళితుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్. ఈ కార్యక్రమంలో మెరుగు యాపెత్, లోండ సతీష్, మెరుగు అరుణ్ కుమార్,తక్కెళ్ళపల్లి ప్రసాద్,వినోద్, మెరుగు అనిల్ ( డి.ఆర్.పి),ఎల్లయ్య, మెరుగు అనిల్,సైదులు,శలేంరాజు, మోహన్,దుర్గయ్య,తక్కెళ్ళపల్లి ప్రవీణ్, ఆర్ఎంపి డాక్టర్ గోవింద్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.


# దేసి ప్రోగ్రంతో డీలర్స్ కు అవగాహన సదస్సు

**-రైతులకు అవగాహన కల్పించడమే దేశీ సంకల్పం...**
**-దేశి ప్రోగ్రాం స్పెసిలిటేటర్ రాం చంద్రరావు..**




**తరంగాలు న్యూస్ తొర్రూరు**
రైతులకు వివిధ పంటల విధివిధానాలపైన అవగాహన కల్పించడానికి దేశీ పనిచేస్తుందని దేశి ప్రోగ్రాం ఫెసిలిటేటర్ రామచంద్రారావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో అశోక్ రెడ్డి పామాయిల్ తోటలో ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని రామచంద్రారావు తెలిపారు దీని ముఖ్య ఉద్దేశం డీలర్లకు ఏ పంటపై ఏ విధమైన మందులు ఇవ్వాలని అదేవిధంగా రైతులకు వారి ద్వారా అవగాహన చేకూర్చాలని అందుకే సెంట్రల్ ప్రభుత్వం దేసి ప్రోగ్రాంను అందుబాటులోకి తీసుకొచ్చిందని దీని ద్వారా ఒక్కొక్క బ్యాచ్లో 40 మంది డీలర్లు ఉంటారని వారికి ట్రైనింగ్ పద్ధతిలో అవగాహన కల్పించి వ్రాతపరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మహబూబాద్ జిల్లాలో 400 మంది డీలర్లు ఉండగా నూతన మంది డీలర్లతో అవగాహన కల్పించడం జరిగిందని ఈ బ్యాచ్ నాలుగో బ్యాచ్ కావున మీరు కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ చంద్రరావు రావు,దేసి ప్రోగ్రాం స్పెసిలిటేటర్,రాకేష్ ఉద్యానవన శాఖ అధికారి డీలర్స్,నారాయణ రావు, వెంగాల్రావు ,యకన్న,అనిల్ సురేష్, గోపాల్ ,నరసింహ రెడ్డి ,రాకేష్, పపాలల్, భారత్, బాలోజీ తదితరులు పాల్గొన్నారు. ను

# కాపుల కనపర్తి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**తరంగాలు /సంగెం**
శుక్రవారం పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కాపుల కనపర్తి గ్రామస్థులు..కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవ రెడ్డి, అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు సదిరం చంద్రమౌళి మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారు పొలాల ప్రభాకర్ నీటి సంఘం మాజీ చైర్మన్, ఇద్దరు మాజీ వార్డ్ నంబర్లు నల్ల తీగల ప్రభాకర్,పల్లె రాజు, తోటకూరి శ్రీనివాస్ గౌడ్,తోట కూరి బిక్షపతి గౌడ్,మహారాజు రాజు,మహారాజు నరేష్,పల్లె రాజు, సదిరం రాజు కుమార్ (బిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల కార్యదర్శి) గట్టి కొప్పుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి

## దూమల బాబు రావు ని పరామర్శించిన
# టి పీసీసీ ఉపాధ్యక్షుడు దోమ్మటి సాంబయ్య



**తరంగాలు /పరకాల:**
పరకాల పట్టణానికి చెందిన సోమనాథ్ చిట్ పండ్ ఎం డి దూమల బాబు రావు గురువారం రోజున టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ రాష్ట్ర రైతు రుణ విమోచన కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు వేధింపులు భరించలేక క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అతనిని కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న క్రమంలో రాష్ట్ర టి పీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి అండగా ఉంటానని వేధింపులకు పాల్పడ్డ వారిపై న్యాయపరంగా చర్య తీసుకుంటామని అన్నారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో వారితో పాటు పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులు సురా సతీష్, ఒంటేరు శ్రవణ్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, గొట్టె రమేష్, గోవింద సురేష్, సీనియర్ నాయకులు చిన్నాల గోనాథ్, బండారు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# శాంతి స్వరూప్ కు ఘన నివాళి

### -ఖమ్మం ప్రెస్ క్లబ్ లో తొలి తరం న్యూస్ రీడర్ కు జర్నలిస్టుల అంజలి




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ప్రెస్ క్లబ్**

దూరదర్శన్ తెలుగు తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల ఖమ్మం జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆనాటి బుల్లితెర న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ చిత్రపటానికి ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. దూరదర్శన్ ఛానల్ తెలుగులో వార్తలు చదివిన తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన చూపిన మార్గం నేటి జర్నలిజానికి మార్గదర్శకమని కొనియాడారు. భవిష్యత్ తరాలకు గుర్తుండే మహోన్నత వ్యక్తి శాంతి స్వరూప్ అని, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం మాట్లాడుతూ శాంతి స్వరూప్ ఆనాడు న్యూస్ రీడర్ గా మంచి గుర్తింపు సంపాదించారని, భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి. ఎస్. చక్రవర్తి, తరంగాలు అప్పారావు, వెంకటకృష్ణ, పానకాలరావు, తెలుగు ప్రభ శ్రీనివాస్, యాదగిరి, రాజు హెూలీ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా





**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి**

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా కొనియాడారు. శుక్రవారం కార్యాలయం సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆమె పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారిణి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలనాధికారి గన్య, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, పౌర సరఫరా శాఖ అధికారి రుక్మిణి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట్రాంరెడ్డి, జిల్లా అధికారులు సంక్షేమ మరియు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఘనంగా సన్మానం

### -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**

జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ వివిధ సంఘటనలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఇటీవల కాలంలో ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తికి %జూ=% చేసి అతని ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నాగరాజును, మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాయిగూడెం వద్ద గల గోదావరి నదిలో హెూలీ రోజున ఈతకు వెళ్లి సుడిగుండంలో చిక్కుకున్న ఇద్దరం వ్యక్తులను కాపాడిన కానిస్టేబుళ్ళు సత్యనారాయణ, వినయ్ లను మరియు డయల్ 100 ఫోన్ రాగానే తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడి %జూ=% ద్వారా అతని ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ వీరా మరియు హెూంగార్డు కృష్ణ లను ఈరోజు ఎస్పీ గారు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ నిత్యం విధులు నిర్వర్తించడమే కాకుండా ప్రజల ప్రాణాలను స్వయంగా కాపాడటంలో సమయస్ఫూర్తిని, ధైర్య సాహసాలను ప్రదర్శించి ప్రాణాలను కాపాడడం గొప్ప విషయమని అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరికీ గతంలో మరియు ప్రథమ చికిత్సలపై అందించిన శిక్షణ మూలంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను కాపాడటం సులువవుతుందని తెలియజేసారు. తోటి వారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వారిని మనమే కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ ప్రాథమిక జ్ఞానాన్ని కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఇల్లందు సీఐ కరుణాకర్, మణుగూరు సీఐ సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓప్యూటీ సీఎం వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా మధిర**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్ ఆధారంగా అందరి వాహనాలను ఆపి పోలీసులు తనిఖీ చేస్తున్నది విదితమే, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వాహనాన్ని మధిర ఆత్మకూరు క్రాస్ రోడ్డు దగ్గర ఆపి తనిఖీ చేశారు. వాహనం ఆపి తనిఖీలు పూర్తయ్యే వరకు భట్టివిక్రమార్క వాహనంలో కూర్చొని సహకరించారు. కారు వెనుక భాగం సహా అంతా తనిఖీ చేశారు. సహకరించినందుకు ఉపముఖ్యమంత్రికి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు



**తరంగాలు /పరకాల:**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం పరకాల మండల అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మరియు పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి లు హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఒక మారుమూల గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించి దేశ ఉప ప్రధాని పదవిని అధిష్టించిన గొప్ప నాయకుడు గొప్ప సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధునిగా ఖ్యాతి చెంది అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన మహానుభావుడు, హక్కుల కోసం బిచ్చమెత్తకండి పోరాడి సాధించు కోండి అని భారత సమాజాన్ని మేల్కొల్పిన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ అని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ పరకాల, నడిగూడ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, ఎస్సీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గుడేల్లి సదన్ కుమార్, రాయపర్తి ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి, నల్లెల్ల అనిల్, బుర్ర రాజమౌళి, అల్లం రఘునారాయణ, చెరుపెల్లి మొగిలి, బొచ్చు రవి, కొత్తపల్లి రవి, మడికొండ లలిత, లక్కం వసంత, శంకర్, కొక్కిరాల తిరుపతిరావు, ఏకు రవికుమార్, బొచ్చు ఆనంద్ మాచబోయిన అజయ్, బొచ్చు జెమిని, ఆందాసి రాజయ్య, బొచ్చు జితేందర్, ఒంటేరు సుమన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వధించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కానుక

### -నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్..



**తరంగాలు /నడికూడ:**

నడికూడ మండలం లో జరుగుతున్న పలు వివాహ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు. రాయపర్తి గ్రామ వాస్తవ్యులు అల్లం వణక్క-సంతోష్ దంపతుల కుమార్తె సుష్మిత-సాయి చరణ్ నూతన దంపతులను, నర్సక్కపల్లి గ్రామా వాస్తవ్యులు కోడెపాక సంతోష-రాములు దంపతుల కుమార్తె కావ్య-శ్రీకాంత్ నూతన దంపతులను, కౌకొండ గ్రామా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చుక్క ప్రవీణ్ -మన్విత నూతన దంపతులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కానుకను అందజేసిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్ల మలహాల్రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత - మల్లారెడ్డి, నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీపా, పరకాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం రఘు నారాయణ, నడికూడ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రల సాంబ రెడ్డి, కౌకొండ గ్రామా కమిటీ అధ్యక్షుడు మేకల చిరంజీవి, రాయపర్తి గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరేం దేవేందర్ రెడ్డి, చిదిరిక కోఠి, సీనియర్ నాయకులు కోడెపాక రాజయ్య, బాబు, జన్ను స్వామి, భాస్కర్, దండు మొగిలి, గుబిరే సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# అబ్బిడి హాసినిరెడ్డి, జశ్వంత్ రెడ్డి లను ఆశీర్వదించిన

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్** మేడ్చల్ లోని దేవరయంజల్ ఎం.ఎస్.ఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గం దమ్మన్నపేట గ్రామానికి చెందిన వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి కుమార్తె అబ్బిడి హాసినిరెడ్డి నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమం వారి కుమారుడు అబ్బిడి జశ్వంత్ రెడ్డి దోతి కట్టించే కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి మహోత్సవం



**తరంగాలు /పరకాల**

పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి ఉత్సవంలో ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొని చిచోని రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాన్ని జరిపారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందపరచబడిన అంశాలని ముందుకు నడిపిస్తూ అణగారిన వర్గాల పక్షాన నిలబడిన సంఘసంస్కర్ణ కర్త అలుపెరుగని మహోన్నతమైన వ్యక్తి అని హక్కులకోసం బిక్షం ఎత్తకండి పోరాడి సాధించుకోండి అనే నినాదంతో వెనుకబడిన వర్గాలను ముందుకు నడిపించిన మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువకులు మాదిగ విద్యార్థి సంఘ నాయకులు బొచ్చు ప్రశాంత్ మాదిగ, ధైర్యం పెల్లి అజయ్ మాదిగ, ఒంటేరు వరుణ్, గోవింద శ్రీనివాస్ రాజు, గోవింద రమేష్, గోవింద మనోహర్, కమలాకర్, రవీంద్ర, ప్రకాష్, మాదిగలు పాల్గొన్నారు.

# తాండ్ర వినోద్ రావుకి పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశీస్సులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి నిర్విరామ హరిత దీక్షా పరుడు పద్మశ్రీ దరిపెల్లి రామయ్య శుభాశీస్సులు అందజేసారు. శుక్రవారం ఖమ్మంలోని వినోద్ రావు క్యాంపు కార్యాలయాన్ని వనజీవి సందర్శించారు. అనంతరం వారిద్దరూ కలిసి కార్యాలయ ప్రాంగణంలో ఒక మొక్క నాటారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ–కోటికి పైగా మొక్కలను నాటి వాటిని బిడ్డలవలే పెంచుతూ, వృక్షాలను రక్షిస్తే.. అవి మనల్ని రక్షస్తాయని అవిరళ ప్రచారం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన వనజీవి దరిపెల్లి రామయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. 84 ఏళ్ల వయసులో కూడా తాను నమ్మిన సిద్ధాంతానికి పచ్చని బాట వేస్తున్న రామయ్య కృషిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు.

# శాంతి స్వరూప్ కన్నుమూత

**–తొలి తెలుగు న్యూస్ రీడర్గా ప్రఖ్యాతి**
**–సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం**

**తరంగాలు–హైదరాబాద్,**



తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం శాంతిస్వరూప్ గుండెపోటుతో యశోదా ఆస్పత్రిలో చేరారు. శాంతిస్వరూప్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్గా చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు శాంతి స్వరూప్ వార్తలు చదివారు. లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తొలి తరం న్యూస్ రీడర్గా తెలుగు ప్రజలు అందరికీ సుపరిచితులైన శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. 1983 నుంచి న్యూస్ రీడర్గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేసుకున్నారని రేవంత్ కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని రేవంత్ పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలను చదివే తొలితరం న్యూస్ రీడర్గా శాంతిస్వరూప్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కేసీఆర్ తెలిపారు. మీడియా రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. శాంతిస్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# చిట్ ఫండ్ ఎండి బాపురావు ఆరోపణలు నిరాధారం

**–స్పష్టం చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు.**

**తరంగాలు /పరకాల:**

నా చావుకు నాగూర్ల వెంకటేశ్వర్లు, పిల్లల నాగరాజు లే కారణమని సూసైడ్ రాసి ఆత్మహత్యకు పాల్పడిన సోమనాథ్ చిట్ ఫండ్ ఎండి దుమాల బాపూరావు మా పైన చేసిన ఆరోపణలన్ని నిరాధారమైనవని పూర్తి అసత్యాలతో కూడుకున్నదని ప్రజలు గమనించాలని పత్రిక ముఖంగా శుక్రవారం నాగూర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి సోమనాథ్ చిట్ ఫండ్ అనే సంస్థకు నాకు ఎలాంటి సంబంధం లేదని, నా ప్రతిష్టకు నా గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా సంస్థలు నడుపుతానని నమ్మ పలికి నన్ను 2017 - 2018లో నా భాగస్వామ్యంతో ఏర్పడిన సంస్థ నుండి రెండు సంవత్సరాల కాలంలోనే సుమారు కోటిన్నర రూపాయలు చెల్లించి హైదరాబాద్ ఆర్బిట్ ఫార్మా కంపెనీ ఏర్పాటుచేసి బాపురావు తన కుమారులకు అప్పగించిన విధానాలను నచ్చక వ్యతిరేకించినందుకు నన్ను ఆ సంస్థ నుండి గెంటేసినాడని తెలిపారు. ఆ తర్వాత నాతోపాటు ఉన్న ఇద్దరు డైరెక్టర్లు కూడా వెళ్లగొట్టి రెండు సంస్థలు చేజెక్కించుకొని నడుతూ ఫైనాన్స్ సంస్థను నష్టపరచడని, కష్టమర్లను ఒత్తిడితట్టుకోలేక ఆ సమస్యలు పరిష్కరించాలని బాపు రావు భార్యను తీసుకొని నా దగ్గరికి వస్తే కొంతమందికి పిలిపించి సుమారు 8 నుండి 10 కోట్ల రూపాయలు తగాదాలను పరిష్కరించినానని తెలిపారు. నా ద్వారా చిట్టీలు వేసిన వారికి ఇవ్వాల్సిన కోటి తొంబై మూడు లక్షల రూపాయలు ఇవ్వాల్సిందిగా చిట్ ఫండ్ యజమాని బాపురావు ఆత్మహత్య చేసుకుంటే నేను ఎలా బాధ్యున్ని అవుతానని అన్నారు. కోటి 93 లక్షల రూపాయలను కింద బాపూరావు భూమి ఇస్తే నా కస్టమర్లకు నేను సర్దుబాటు చేయగా ఇద్దరు వ్యక్తులు భూమిని వ్యతిరేకించి డబ్బులు కావాలన్ని డిమాండ్ చేయడంతో అది మాట్లాడుతామని బాపూరావును రమ్మని ఫోన్ చేస్తే స్పందించకపోవడంతో ఆ కస్టమర్లు బాపూరావు ఇంటికి వెళ్లినట్టు తెలిసింది. కస్టమర్లు ఇంటిదాకా రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తనపై ఉంటుందని పెద్దమనిషిగా వ్యవహరించి ఆయనకున్న సమస్యలను పరిష్కరిస్తుంటే నన్ను బదనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు గమనించాలని కోరారు. నేనేంటో నా మనస్తత్వం ఏంటో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరికీ తెలుసు అని, బాబురావు కుటుంబ సభ్యులు నాపై, నాగరాజు మీద చేసిన తీవ్రమైన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సమానత్వ సాక్షాత్కారమే జగ్జీవన్ రామ్ కు యిచ్చే ఘన నివాళి

**–కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్.**

**తరంగాల/వరంగల్ జిల్లా ప్రతినిధి**



స్వాతంత్రం సిద్ధించి 75 వసంతాలు దాటిన నేటికీ భారతదేశంలో కొనసాగుతున్న దుర్మార్గ, దారుణమైన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి సమానత్వం సాధించడమే బాబు జగ్జీవన్ రామ్ కి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని కుల వివక్ష పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి కుమార్ అన్నారు. వరంగల్ రామన్నపేట ప్రధాన కూడలిలో కెవిపిఎస్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మనువాద, మతోన్మాదుల పాలనలో దుర్మార్గమైన, దారుణమైన కుల వ్యవస్థ పెట్రేగి పోతుందని అన్నారు. రాజ్యాంగ హక్కులు కాల రాయడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్ట పెడుతూ రిజర్వేషన్లు అమలులు లేకుండా చేస్తున్నారని అన్నారు. జగ్జీవన్ రామ్ కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మిక సంక్షేమ చట్టాలను తీసుకు వచ్చాడని ఆయన తెచ్చిన కార్మిక చట్టాలను మనువాద, మతన్మాద పాలకులు 4 లేబర్ కోడ్లుగా పెట్టి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఉద్యోగుల బీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ను ఏర్పాటు చేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పిస్తే నేటి మనవాద, మతోన్మాద, పాలకులు ఆ నిధులను కాజేస్తున్నారని, దేశంలో కుల వ్యవస్థను పెంచి రాజకీయ లబ్ధి పొందుతున్నారనీ , అందుకు మన రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకార హత్యలే నిదర్శనమని అన్నారు. వరంగల్ జిల్లాలో సైతం దళిత ఉద్యోగులకు ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం మనము తరచు వింటూనే ఉన్నామని అన్నారు. దేశంలో కుల అంతరాలు తొలగినప్పుడే దేశ అభివృద్ధి ముందుకు కొనసాగుతుందని కులాల మధ్య అంతర్యాలు ఉండకూడదని కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం సాధించడం మే లక్ష్యం చేసుకొని జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగర వరుణ్, మడిపోజు అనిల్, ఇనుముల కిరణ్, కుమారస్వామి, వీరస్వామి, దామెర శీను, శివ, రమేష్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రైతు రుణమాఫీ తక్షణమే మాఫీ చేయాలి

**–రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఏకే కాసిం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కొణిజర్ల**



పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం విక్రం నగర్ గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో జరిగిన జనరల్ బాడీలో షేక్ ఖాసిం మాట్లాడుతు నీళ్లు లేక ఎండిపోయిన మొక్కజొన్న. పెసర.వరి ఇట్లా అనేక పంటలు ఎండిపోయాయని రైతులు తీవ్రంగా పంట నష్టానికి గురయ్యారని పేర్కొన్నారు. సాగర్ నీళ్లతో వైరా ప్రాజెక్టుకు వదలాలని ప్రాజెక్టులో నీళ్లు వట్టిపోయే ప్రమాదం ఉందని ప్రాజెక్టు ద్వారా నా 100 గ్రామపంచాయతీలకు మంచినీటి అవసరం ఉన్నదని కావున ప్రభుత్వం ఆలోచించి నీటిని విడుదల చేయాలని కోరుతున్నాము.కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని కనీసం ఎకరం కు. 30 వేల రూపాయలు ఎకరానికి ఒక్కంటికి నష్టపోయారని రైతులకి నష్టపరిహారం ప్రభుత్వం పెద్ద మనస్సుతో పంట నష్టాన్ని సర్వే చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. షేక్ ఖాసిం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పిందని ప్రభుత్వం రుణమాఫీ చేయాలని కోరారు.గ్రామాల్లో రైతులను బ్యాంకర్లు,అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నము. యాసంగి వడ్లకి కింటాకు బోనస్ 500 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు గుగులోతు బాబు. ఇస్లావత్ కృష్ణ ధారావాత్ మంగ్య. లకావత్ బాసు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించిన

**–చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు మాదిగ**

**తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి**



శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు మాదిగ ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో భారత మొట్టమొదటి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 జయంతి ఘనంగా నిర్వహించారు.మొదట చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఓదెలు మాదిగ మాట్లాడుతూ ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కార్ కర్త రాజకీయ నాయకుడు భారతదేశ పార్లమెంటులో 40 సంవత్సరాలు వివిధ పదవులు నిర్వహించిన వ్యక్తి అప్పట్లో ఉన్న జాతి కుల వివక్షత తో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు అనేక అవమానాలు భరించినాడు మానసిక క్షోభ కు గురిచేసినారు తాను చదువుకునే పాఠశాలలో దళితులు తాగిన నీరు తాగడానికి కొందరు అగ్రకుల విద్యార్థులు దళితులకు వేరే నీటి కుండ ను ఏర్పాటు చేస్తే అవమానాన్ని తట్టుకోలేక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆ కుండలను పగలగొట్టి తన వ్యతిరేకతను ప్రధానోపాధ్యాయుడు కి తెలియజేసినాడు ఆ ప్రధానోపాధ్యాయుడు అందరికీ కలిపి ఒకే కుండని ఏర్పాటు చేసినాడు ఇలా అంటున్నారు వారి శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కారోబార్ బొమ్మ సత్యనారాయణ, పొన్నం నరసయ్య,మండల రాములు,కొక్కుల సమ్మయ్య,రాజు కుమారు తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# తెలంగాణ జన జాతరను విజయవంతం చేయండి

**-ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఈ నెల ఏప్రిల్ 6 వ తారీఖున తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలంగాణ జన జాతరను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పీసీసీ ఇన్చార్జి శివ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....హస్తం అగ్రనాయకత్వం అధ్యక్షతన తెలంగాణ గడ్డపై ప్రకటించే మేనిఫెస్టో దేశ దశ దిశను మార్చనుందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలను ప్రకటించ నుందని తెలిపారు.దేశంలో అందరూ ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ కాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర, జోడో న్యాయ యాత్ర చేసి కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించారాని అన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ రాజ్యాంగ బద్ధ సంస్థలను ఉపయోగించుకొని రాచరిక పాలన సాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ నిరంకుశ విధానానికి తుక్క గూడ సభ నుండే చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి వేలాది సంఖ్యలో కార్యకర్తలు తరలి తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గం పార్లమెంటరీ పీసీసీ ఇంచార్జ్ శివకుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా ఖమ్మంకు ఎంతో ప్రాధాన్యత ఉందని అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన జిల్లా ఖమ్మం అని అందుకు ఖమ్మం జిల్లా వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. అదేవిధంగాదేశంలో బిజెపి విధానాలతో ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను మంట కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిని గద్దె దించడానికి తెలంగాణ అసెంబ్లీలో ఇచ్చిన మెజారిటీని రాహుల్ గాంధీకి ఇచ్చి ప్రధానిగా చేద్దాం అని అన్నారు. నిరుద్యోగ, శ్రామిక, మహిళా, కార్మిక, కర్షక అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా మ్యానిఫ్యాస్టో రూపొందించడం జరిగింది అని అన్నారు. ఖమ్మం జిల్లా నుండి అత్యధిక మంది తరలి వచ్చి జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సేల్ ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నగర గడ్డి కొప్పుల ఆనందరావు సీనియర్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్,ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్, మహిళ నాయకురాలు కొత్తపల్లి పుష్ప డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**-బాబు జగ్జివన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్..**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం డా. బాబు జగ్జివన్ రాం 117 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలసి కలెక్టర్ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి జగ్జివన్ రాం నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా,సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలియని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శనికుడు బాబూజి అన్నారు.ఆయన దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారు. నవభారత నిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారు.

సమాజ అభివృద్ధి కోసం ఎన్నో కొత్త చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు.ప్రజలంతా సమానత్వంతో జీవించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న పథకాల ఫలాలు వారికి అ-ందినప్పుడే ఆయన కల సాకారం అవుతుందని తెలిపారు. మహనీయులు లక్ష్యాల సాధన కోసం మనమంతా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా పరిషత్ సిఇఒ రాంరెడ్డి, డిసివో సంజీవ రావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్యవాణి, లతో పాటు సీనియర్ సిటిజన్,ఉద్యోగులు ప్రజలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ జనజాతర సభను విజయవంతం చేయండి

**-జనజాతర సభ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, భూపాలపల్లి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

లోక్‌సభ ఎన్నికలకు జాతీయ స్థాయిలో శంఖారావంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో నిర్వహించనున్న జన జాతర భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు,ఎమ్మెల్యేలు హాజరురావుతున్నారని,ఇట్టి సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు తరలిరావాలని తుక్కుగూడ జనజాతర సభ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ, బాలాపూర్,ఆర్కేపురం, మహేశ్వరం,సరూర్ నగర్, కందుకూరు,మీర్పేట ప్రాంతాలల్లో పర్యటించి,అక్కడ నిర్వహించిన జనజాతర సభకు జనసమీకరణ కొరకు సన్నాహక సమావేశాల్లో ముఖ్య అతిథిగా జనజాతర సభ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం ఈ సన్నాహక సమావేశాలల్లో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రేపు తుక్కుగూడలో జన జాతర భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. తుక్కుగూడలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల మేనిపెస్టోను అక్కడే విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తమ ఆరు గ్యారెంటీలతో పాటు మోనిఫెస్టోను నమ్మి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ఇపుడు లోకసభ ఎన్నికల ముందు తుక్కుగూడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు నడుస్తామన్నామని, జన జాతర సభకు ప్రధాన నాయకులందరూ హాజరవుతారన్నారని తెలిపారు. ఇట్టి సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జీఎస్సార్ పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీ.హనుమంతరావు ఇతర ముఖ్య నేతలతో కలిసి తుక్కుగూడలోని జనజాతర సభ జరిగే ప్రాంగాణంలో ఏర్పాట్లను తుక్కుగూడ జనజాతర సభ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.

## టీయస్జీఓస్ అధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.దేశాయిపేట లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు సామాజిక సమానత్వం కోసం అనగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ,సామాజిక విప్లవ యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజు వేణుగోపాల్,రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్,ఉపాధ్యక్షులు గద్దల రాజు,సహాయ కార్యదర్శి తోట చందర్ రావు,సత్యం,సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు,నెక్కొండ యూనిట్ అధ్యక్షులు చిట్ల శ్యాంసుందర్,కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆనంద్ రావు,పబ్లిసిటీ సెక్రెటరీ గజ్జల కుమార్,ఆనందం స్వామి,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య,కార్యదర్శి భాను ప్రకాష్,సహ అధ్యక్షులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## సమ సమాజాన్ని స్థాపించడమే జగ్జీవన్ రామ్ కు నిజమైన నివాళి

**-కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కాజీపేట మండలం ఫాతిమా, సిద్ధార్థ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సభలో మంద సంపత్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమకారుడు,రాజకీయవేత్త, సంఘసంస్కర్త బీహార్ రాష్ట్రం లో జన్మించిన బడుగు బలహీన వర్గాల ఆశాదీపం జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకోవడం చాలా సంతోషం అని, భారత పార్లమెంటులో 40 సంవత్సరాలపాటు వివిధ పదవుల్లో కొనసాగిన బాబూజీ గా పిలువబడే అతి చిన్న వయసులో కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవి నిర్వహించిన తొలి వ్యక్తిగా ఉప ప్రధానిగా పనిచేసిన తొలి దళిత బిడ్డగా జగ్జీవన్ రామ్ ఖ్యాతి గడించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆలిండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు, 1937 లోనే బీహార్ శాసనసభకు ఎన్నికై గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. రవాణా,కమ్యూనికేషన్లు రైల్వే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డిఫెన్స్ ఉప ప్రధాని పదవులను సమర్థంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీ పెట్టి తర్వాత దాన్ని జనతా పార్టీలో విలీనం చేశారు, 1979లో అవిశ్వాస తీర్మానంతో చరణ్ సింగ్ ప్రధాని అయ్యారు. జనతా పార్టీకి పార్లమెంటరీ నేతగా జగ్జీవన్ రామ్ ఉండిపోయారు, భారత రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.దళితులకు ఓటు హక్కు కోసం ఉద్యమించిన తొలి తరం నాయకుడు,సామాజిక ఉద్యమాలు చేయాలని సమాజంలో అంతరాలు లేని సమాజాన్ని నిర్మించి సమసమాజ స్థాపన చేయాలని తన జీవితాంతం పనిచేసిన గొప్ప యోధుడు తొలి దళిత నాయకుడు, భారత రాజ్యాంగంలో సామాజిక అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకున్న నాయకుడు,కానీ నేటి పాలకులు ముఖ్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాజిక అంతరాలు సృష్టించి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ అలాగే ఉండాలని, తన రాజకీయ అవసరాల కోసం మూడు వేల సంవత్సరాల నాటి మనుస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా అమలు చేయాలని గత పది సంవత్సరాలుగా తన పాలన కాలంలో రాజ్యాంగానికి అనేక విధాలుగా ఆటంకాలు సృష్టిస్తుంది, మేధావులు,దళితులు వివిధ ప్రజా సంఘాలు ఐక్యమై రాబోవు ఎలక్షన్లలో అలాంటి పార్టీలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పాలని రాజ్యాంగాన్ని రక్షించి,అన్ని వర్గాల ప్రజలు తమ హక్కుల్ని సాధించుకొని సమసమాజ స్థాపనకు పాటుపడాలని అదే మనం జగ్జీవన్ రామ్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అర్శాం రాంకి,తిక్క సాంబయ్య, అనిల్,మల్లయ్య, దయాకర్,సతీష్,రమేష్ పాల్గొన్నారు.

# తాగునీటి ట్యాంకులో కోతుల మృత్యువాత

(మొదటి తరువాయి)

అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారమే నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన నివేదికను సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయ విహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందని, ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనికి తాగునీరు అందిస్తున్నాయని, కోతులు పడి చనిపోయిన తాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందని, ఇది కేవలం 9 ఇండ్లకు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తన విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు రావటం లేదని గుర్తించడం జరిగిందని, ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఈ విషయాన్ని గమనించడం జరిగిందని, తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా, చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు. అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్‌తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించడం జరిగిందని, ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని తన విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఇదిలావుంటే గతంలో కొండగట్టు గుట్టల్లో భారీ ప్రమాదం జరిగితే స్పందించని బీఆర్‌ఎస్ నాయకులు.. కోతులు చనిపోతే రాజకీయం చేయడం సిగ్గుచేటని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ లో వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో కోతులు తాగునీటి కోసం ప్రమాదవశాత్తు వాటర్?ట్యాంకులో పడి చనిపోవడం బాధాకమన్నారు. బీఆర్?ఎస్? నాయకులకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు. ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేస్తే ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఆయన వెంట బ్లాక్? కాంగ్రెస్?అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.




## రష్మిక మందన్నా బర్త్‌డే పుష్ప-2 నుంచి లుక్ విడుదల

యానిమల్ సినిమాతో నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ దక్కించుకున్న కన్నడ కస్తూరి మన రష్మిక మందన్నా జన్మదినం సందర్భంగా హ్యాపీ బర్త్ డే రష్మిక పేరుతో మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో పుష్ప-2లో ఆమె లెక్ విడుదల చేశారు. చాలా గంభీరంగా ఉన్న ఆమె లెక్ ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఆమె అప్ కమింగ్ సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్‌లతో సోషల్ మీడియా బద్దలు అవుతుంది. అమె నటిస్తోన్న తెలుగు చిత్రాలకు చెందిన ఫస్ట్‌లుక్‌లు రిలీజ్ చేస్తూ ఆయా చిత్రాల టీమ్స్ రష్మిక జన్మదినాన్ని మరింత క్రేజ్‌గా మార్చేశాయి. ఈ క్రమంలో ఇప్పటికే ష్మిక మందన్నా నటిస్తోన్న మూడు పాన్ ఇండియా చిత్రాలు పుష్ప 2 ది రూల్ నుంచి శ్రీవల్లి లుక్‌ను రిలీజ్ చేయగా, ఆ తర్వాత ది గీతా అర్ట్స్ వారి గర్ల్ ఫ్రెండ్ నాగార్జున, ధనుష్‌లతో నటిస్తోన్న కుబేరా చిత్రాల నుంచి కూడా పోస్టర్లు రిలీజ్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈరోజు రష్మిక నామ జపం జరుపుతుండగా.. సామాజిక మాధ్యాల్లో రష్మిక పేరు ప్రథమ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాన్స్, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి.







## రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న సత్యదేవ్ 'కృష్ణమ్మ'.. విడుదల ఎప్పుడంటే

హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కృష్ణమ్మ' . ఈ సినిమాకు వి.వి.గోపాల కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తుండగా.. టాలీవుడ్ స్టార్ దర్శకుడు కొరటాల శివ సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ విడుదల తేదీ ప్రకటించారు. ఈ సినిమాను మే 03న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సందర్భంగా యూట్యూబ్ వేదికగా ఒక వీడియో విడుదల చేసింది. ఈ వీడియోలో సత్యదేవ్ జైల్‌లో ఉండగా భద్ర.. రిలీజ్ అవ్వబోతున్నాం రా అంటూ అవతలి వ్యక్తి అంటాడు.. సత్యదేవ్ ఎప్పుడు అంటూ విడుదల తేదీని ప్రకటించాడు. అతిరా రాజీ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాల భైరవ సంగీతం అందిస్తున్నాడు. కృష్ణనది పక్కన ఉండే ఓ చిన్న పట్టణంలో ఉండే ముగ్గురు స్నేహితుల కథ ఈ సినిమా. ఈ ముగ్గురికి ఓ విలన్‌కు మధ్య జరిగే గొడవే 'కృష్ణమ్మ'. వీరి మధ్య జరిగిన ఓ ఘటన వారి ముగ్గురి జీవితాల్ని ఎలా మలుపు తిప్పింది? ఈ క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? అన్నది థియేటర్‌లో చూడాల్సిందే



## ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫొటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.



## పాత సినిమాలకు కొత్త అతుకులు అంతగా కనెక్ట్ కాలేకపోయిన ఫ్యామిలీస్టార్

విజయ్ దేవరకొండకి ఒక పెద్ద బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అవుతోంది. అటువంటి సమయంలో ఇప్పుడు ఈ 'ది ఫామిలీ స్టార్' సినిమా విడుదలైంది. దీనికి పరశురామ్ దర్శకుడు, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. దిల్ రాజు, శిరీష్ సోదరులు నిర్మాతలు. గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. గోవర్ధన్ (విజయ్ దేవరకొండ) ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆఖరివాడు. ఇద్దరు అన్నయ్యలు, వదినలు, వాళ్ళ పిల్లలు, బామ్మ, ఇలా ఒక మధ్యతరగతి కుటుంబంలో చిన్నవాడైన గోవర్ధన్ కుటుంబాన్ని తన భుజస్కందాలపై నడిపిస్తూ వుంటారు. ఎప్పుడూ ఎక్కడ అదా చెయ్యాలి, ఎలా డబ్బులు అదా చేయొచ్చు అని చూస్తూ ఉంటాడు. ఒక అన్నయ్య ఎప్పుడూ తాగుతూ మద్యం నడిపే దుకాణదారుడితో గొడవపడుతూ ఉంటాడు. అన్నయ్య పిల్లల స్కూల్ ఫీజులు, వాళ్ళ అవసరాలు అన్నీ గోవర్ధన్ చూసుకుంటూ సంపాదనలో అన్నీ జాగ్రతగా ఖర్చు పెడుతూ ఉంటాడు. అలాగే తన కుటుంబసభ్యులని ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునే మనస్తత్వం కూడా కాదు గోవర్ధన్ ది, ఎదురుతిరిగి తగిన బుద్ధి చెపుతూ వుంటాడు. అలాంటి సమయంలో ఆ ఇంట్లోకి వస్తుంది ఇందు (మృణాల్ ఠాకూర్) అనే అమ్మాయి. గోవర్ధన్ ఉంటున్న ఇంట్లోనే మేడ మీద ఒక గది ఖాళీగా ఉంటే అద్దెకి దిగుతుంది. గోవర్ధన్ మొదట్లో ఆమెని వ్యతికేరించినా, మెల్లగా ఆమె చేస్తున్న పనులు నచ్చి ఆమెతో ప్రేమలో పడతాడు, పెళ్లి కూడా చేసుకుందాం అనుకుంటాడు. అదే సమయంలో ఆమె గోవర్ధన్ మీద ఒక థీసిస్ రాస్తుంది, అది తను చేసే మధ్యతరగతి కుటుంబం గురించిన రీసెర్చ్ అని యూనివర్సిటీ లో సబ్మిట్ చేస్తుంది. అందులో గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబం గురించిన వివరాలు అన్నీ ఉంటాయి. గోవర్ధన్ ఆ పుస్తకం చదివి తన కుటుంబాన్ని మొత్తం రోడ్డుమీదకు ఇందు తీసుకువచ్చిందని, ఆమెని అసహ్యించుకుంటాడు. మధ్యతరగతి కుటుంబం అంటే పస్తులుండే కుటుంబం కాదని, తలుచు కుంటే మేము కూడా సంపన్నులం కాగలమని చూపిస్తాడు. వెంటనే తనకి ఇంతకు ముందు ఆఫర్ ఇస్తామన్న ఒక పెద్ద వ్యాపారవేత్త (జగపతి బాబు) దగ్గరికి వెళ్లి తాను ఇప్పుడు ఆ జాబ్ తీసుకుంటానని ప్రాధేయపడితే అతను గోవర్ధన్ కి ఆ జాబ్ ఇస్తాడు, అలాగే రెండు సంవత్సరాల జీతం అడిగితే అది కూడా ముందే ఇస్తాడు. తాను మధ్యతరగతి కుటుంబం కాదని, ధనవంతుల కుటుంబం అని ఇందుకు చెప్తాడు, ఆమె మీద ద్వేషం పెంచుకుంటాడు. ఇంతకీ ఈ ఇందు అనే అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబాన్ని వీధిలోకి లాగడం కోసమే థీసిస్ రాసిందా? ఆ వ్యాపారవేత్త గోవర్ధన్ అడగగానే వుద్యోగం, జీతం ఇచ్చి ఎందుకు పెట్టుకున్నాడు? గోవర్ధన్, ఇందు మళ్ళీ కలిసారా? వాళు ్ళ పెళ్లిచేసుకున్నారా? తరువాత ఏమైంది, గోవర్ధన్ జీవితం ఎటువంటి మలుపులు తిరిగాయన్నదే 'ది ఫామిలీ స్టార్' సినిమా కథ. దర్శకుడు పరశురామ్ మంచి రచయిత. అతని ముందు సినిమాలు చూస్తే అవన్నీ అర్థం అవుతాయి. అతను, విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో ఇంతకు ముందు వచ్చిన 'గీత గోవిందం' చాలా పెద్ద హిట్ అయిన సినిమా. ఇప్పుడు మళ్ళీ ఈ ఇద్దరూ ఒకటై ఈ 'ది ఫ్యామిలీ స్టార్' సినిమాతో రావటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. స్వతహాగా సమాజం, కుటుంబ విలువలు ఇలాంటి వాటి గురించి పరశురామ్ ఇంతకు ముందు సినిమాలలో బాగా చెప్పగలిగాడు, ఈ 'ది ఫ్యామిలీ స్టార్' కూడా మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ముందుగా చెప్పడంతో కొంచెం ఆసక్తి పెరిగింది.



## రామాయణ దృశ్యకావ్యం ఆస్కార్ విజేతల సంగీతం

ఎన్ని సార్లు చూసిన మళ్లీ మళ్లీ చూడాలనిపించే అద్భుతమైన దృశ్య కావ్యం రామాయణం. ఈ ఇతిహాస కథతో ఇప్పటికే పదుల సంఖ్యలో సినిమాలు, సీరియల్స్ వచ్చిన విషయం తెలిసిందే. గతేడాది ప్రభాస్ కూడా ఆదిపురుష్ అంటూ మోషన్ క్యాప్చర్‌తో సినిమా తీసి ప్రేక్షకులను అలరించాడు. అయితే రామాయణం కాన్సెప్ట్‌తో మరో మూవీ రాబోతుంది. దంగల్ దర్శకుడు నితీష్ తీవారి మరోసారి ఈ ఇతిహాస కథను తెరపైకి తీసుకురావడానికి రెడీ అయ్యాడు. యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం కానుండగా.. త్వరలో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఇక ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీకి సంగీతం అందించడం కోసం ఇద్దరు ఆస్కార్ విన్నర్లు రాబోతున్నారట. ఇందులో ఒకరు ఇండియన్ ఆస్కార్ విన్నర్ ఏ ఆర్ రెహమాన్ కాగా.. ఇంకొకరు హాలీవుడ్ ఆస్కార్ విన్నర్ హన్స్ జిమ్మెర్. వీరిద్దరూ కలిసి రామయణం సినిమాకు సంగీతం అందించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై నితీష్ తీవారి ఏ ఆర్ రెహమాన్, హన్స్ జిమ్మెర్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ది లయన్ కింగ్, డార్క్ నైట్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు హన్స్ జిమ్మెర్. ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.